




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 354 శనివారం 21-12-2024 | ఎడిటర్ : వేములు అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


## భూభారతి బిల్లుకు
# శాసనసభ ఆమోదం

**- వాడీవేడి చర్చ అనంతరం సభ తీర్మానం - ధరణిపై సిబిఐ విచారణకు బిజెపి డిమాండ్**

**- భూమికోసం ఎన్నో పోరాటాలు సాగాయి - ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి - సభలో సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,డిసెంబర్20:** తెలంగాణ అసెంబ్లీలో భూభారతి బిల్లు – 2024 ఆమోదం పొందింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బిల్లును ప్రవేశపెట్టారు. భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బిల్లు ఆమోదం పొందుతుండటంతో ఆనంద భాష్పాలు వస్తున్నాయన్నారు. సభలో భూ భారతి బిల్లు ప్రవేశ పెట్టిన మంత్రి..బిల్లును పాస్ చేయాల్సిందిగా స్పీకర్ ను కోరారు. సభ్యులు ఆమోదిస్తున్నట్లు స్పీకర్ ప్రకటిం చారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ శనివారానికి వాయిదా వేశారు. భూభారతిపై చర్చ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి సమస్య భూమితోనే ముడిపడి ఉందని అన్నారు. తెలంగాణలో ప్రజల ఆత్మగౌరవం నిలబెట్టేది భూమి. భూమిని కాపాడుకునే ప్రయత్నంలో దొడ్డి కొమరయ్య వంటి వారు ప్రాణాలు కోల్పోయారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి అనేక మంది భూ పోరాటాలు చేశారు. పేదల భూములు కాపాడేందుకు పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశారు. భూమిలేని పేదలకు ఇందిరాగాంధీ ప్రభుత్వ భూమి ఇచ్చి ఆత్మగౌరవం నిలబెట్టింది. ఆక్రమణలు తొలగించి రైతుల హక్కులు కాపాడేందుకు గత ప్రభుత్వాలు ఎన్నో చట్టాలు తెచ్చాయని అన్నారు. భూభారతిపై వాడీవేడిగా చర్చ సాగింది. బిల్లుపై విపక్ష బిఆర్ఎస్ సభ్యులు చర్చించకుండా ఆందోళనకు దిగారు. బిల్లుపై చర్చించాలని, ఇది రైతులకు సంబంధించినదని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పదేపదే సూచించారు. భూముల అన్యాక్రాంతం, లక్షల కోట్ల అవినీతి జరిందని డిప్యూటి సిఎం భట్టి, మంత్రి పొంగులేటి ప్రకటించినా ఎందుకు సిబిఐ విచారణకు ఆదేశించలేదని బిజెపి నేతమహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. ఈ క్రమంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సహనం కోల్పోయి స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల దారుణంగా వ్యవహరిం చారని అన్నారు. అమర్యాదగా ప్రవర్తించి సభాపతిపైనే పేపర్లు విసిరారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శాసనసభలో ముఖ్యమంత్రి ప్రసంగిం చారు. ప్రతిపక్షం వ్యవహార శైలి, ధరణి పోర్టల్, కేసీఆర్, ఫార్ములా–ఈ కార్ రేసుపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన విషయాలు బయటపెట్టారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తనపై దారుణంగా ప్రవర్తించినా స్పీకర్ గడ్డం ప్రసాద్ మాత్రం సహనాన్ని ప్రదర్శించారని ఆయన అన్నారు. ప్రతిపక్షం అహంభావంతో వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' మాత్రం రైతులను తమ భూములకు దూరం చేసింది. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐసీ, కాగ్ సూచించాయి.

## కేటీఆర్‌కు హైకోర్టులో
# స్వల్ప ఊరట..

### పది రోజుల వరకూ అరెస్టు చేయవద్దని ఆదేశాలు



హైదరాబాద్, డిసెంబర్ 20(ఆర్ఎన్ఎ): తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఫార్ముల– ఈ రేస్ వ్యవహారంలో ఏసీబీ కేసుపై క్వాష్ పిటిషన్ వేశారు. ఈ మేరకు కేటీఆర్ తరపు లాయర్లు జస్టిస్ శ్రవణ్ కుమార్ బెంచ్ ముందు లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. భోజన విరామం తర్వాత పిటిషన్‌ను విచారించాలని కోరారు. ఈ నేపథ్యంలో పై హైకోర్టులో విచారణ జరిగింది. పది రోజుల వరకూ కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ లోపు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను 27వ తేదీకి వాయిదా వేసింది. క్వాష్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఇరు వర్గాల న్యాయవాదులు హోరాహోరీగా వాదనలు వినిపించారు. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు లాయర్ సుందరం వాదించారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో స్పాన్సర్ వెనక్కి జరిగినప్పుడు... ఈవెంట్ నిర్వహించకపోతే హైదరాబాద్ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందనే ఈ నిర్ణయం జరిగిందని కేటీఆర్ తరపు లాయర్ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 18 నాడు ఫిర్యాదు వస్తే 19 నాడు చేశారు... ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండా చేశారన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో అక్రమాలు జరిగినట్టు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 2023 అక్టోబర్ లో చేసుకున్న అగ్రిమెంట్ పరకారమే కి చెల్లించారని.. అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కేటీఆర్ తరపు లాయర్ ప్రశ్నించారు. పబ్లిక్ సర్వెంట్ నేర పూరిత దుష్ప్రవర్తన చేస్తే పీసీ యాక్ట్ పెట్టాలి.. కానీ ఫార్ములా ఈ కార్ రేసింగ్ లో క్రిమినల్ మిస్ కాండక్ట్ నేర (పూరిత దుష్ప్రవర్తన) ఎక్కడ జరగలేదు..13(1) 409 అనే సెక్షన్ లు వర్తించవన్నారు. 2024 లో ఖచ్చితంగా నిర్వహించాలనే ఈ చెల్లింపులు జరిగాయి..కాంగ్రెస్ ప్రభుత్వంకు మిగతా డబ్బులు చెల్లించేందుకు నిరాకరించిందన్నారు.

## ఆగని భ్రూణ హత్యల
# పరంపర

## ఏటికేటా తగ్గుతున్న స్త్రీల లింగ నిష్పత్తి

- పుట్టగొడుగుల్లా స్కానింగ్ సెంటర్లు
- ఒకరి పేరున స్కానింగ్ మిషన్, ఎలిజిబులిటీ లేని మరొక డాక్టర్ చే నిర్వహణ
- భ్రూణ హత్యలను నివారించడంలో వైఫల్యం చెందుతున్న వైద్య ఆరోగ్యశాఖ అధికారులు
- నామమాత్రపు కమిటీలు




**తొలి సమయం ప్రధాన ప్రతినిధి**
**మహబూబాబాద్ డిసెంబర్ 20 :**
ఆడపిల్ల అంటేనే సమాజంలో అదోరకమైన భావన కొనసాగుతూనే ఉంది. స్వచ్ఛంద సంస్థలు ధార్మిక సంస్థలు ట్రస్టులు, ఎంజివో సంఘాలు, మరెన్నో నైతిక సంస్థలు లెక్కలేనన్ని ఉన్నాయి, వాటన్నీటిని నిమిత్త మాత్రం చేస్తూ..కాసుల కక్కుర్తి తో ప్రైవేట్ హాస్పిటల్ లో యజమాన్యాలు విలువలకు తిలోదకాలు ఇస్తూనే పాపాలకు వడి కడుతోనే. భ్రూణ హత్యల పరంపరను కొనసాగిస్తున్నారు. ఏడు సంవత్సరాల నుండి స్త్రీల లింగ నిష్పత్తి క్రమంగా తగ్గుతోంది.రాను రాను వేగం పుంజుకుంటోంది,నిత్యం ఎక్కడో ఓచోట గుట్టు చప్పుడు కాకుండా భ్రూణ హత్యలు జరిగిపోతున్నాయి. ఆడపిల్లల నిష్పత్తిని నియంత్రించడంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులది ఆర్భాటమే తప్ప అమలుకు నోచుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి వంద మంది పురుషులకు 736మంది స్త్రీలు మాత్రమే ఉన్నారు,అని అధికారుల లెక్కలు తేలుస్తున్నాయి . 1994లో భ్రూణ హత్యల నివారణ చట్టం ఏర్పడింది, పాల్పడినా, సహకరించినా వారికి చట్టరీత్యా శిక్షారులు అనే పకడ్బందీ చట్టం ఏర్పడినప్పటికీ..అధికార యంత్రాంగం అలసత్యంతో చట్టాలు అమలుకు నోచుకోలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులు, అక్రమ స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తే తప్ప భ్రూణహత్యలకు అడ్డుకట్ట వేయలేము అనే విమర్శలు సర్వత్రా నెలకొన్నాయి..
గతం రెండు రోజుల నుండి జిల్లా కేంద్రం లోని స్కానింగ్ సెంటర్లలో కేంద్ర మరియు రాష్ట్ర బృణ హత్య నిరోధక బృందాలు యాద్రుచ్ఛిక్షంగా ఆకస్మిక తనికీలు నిర్వహించే వరకు జిల్లా ఆరోగ్య అధికార యంత్రాంగానికి స్కానింగ్ కేంద్రాలపై నిఘాతో కూడిన స్పష్టత లేక పోవడంతో జిల్లా ఆరోగ్య అధికారుల పై పలు అనుమానాలకు తావిస్తోంది..

**గత పది సంవత్సరాల నుండి**
### స్కానింగ్ సెంటర్ అక్రమ హవా...

జిల్లా కేంద్రంలో సుమారు 15 స్కానింగ్ సెంటర్ లు నడుస్తున్నాయి. స్కానింగ్ మిషన్ ఓ డాక్టర్ పేరున ఉంటుంది కాని ఇంకో ఎలిజిబులిటీ లేని డాక్టర్ అమ్మ లేదా డాక్టర్, స్కానింగ్ చేస్తున్నారు. రిపోర్ట్ పై భయం లేకుండా సంతకాలు చేస్తూ.. అమాయక జనాన్ని బురిడీ కొట్టిస్తూ.. డబ్బులు పోగేసు కుంటున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండానే వైద్యుల సహకారం తో గర్భ విచ్చిత్తులు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి.. నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న సెంటర్ల యజమాన్యాలే భ్రూణ హత్యలకు పరోక్షంగా కారణమవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి..

### స్కానింగ్ పేరిట దోపిడీ..



గర్భంలో శిశువుకు ఏదైనా ఇబ్బందులు పొంచి ఉన్నప్పుడు మాత్రమే స్కానింగ్ పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ ధన దాహంతో కొందరు వైద్యులు చిన్న చిన్న సమస్యలకు స్కానింగ్ పరీక్షలు తప్పనిసరిగా చేస్తున్నారు.. దీనితో గర్భంలో పెరిగే ఆడ మగ శిశువు అనేది అప్పుడే తెలుసుకోవడంతో భ్రూణ హత్యలకు తావిస్తోంది. ఒక్కో స్కానింగ్ కు 3000వేల నుండి 4000 దండుకుంటున్నారు.. రెడ్డి బజారులోని రెండు హాస్పిటల్స్ స్కానింగ్ సెంటర్లు నడుస్తున్నాయి.. ఈ రెండింటిలో ఓ స్కానింగ్ సెంటర్లో రోజుకు సుమారు 30 నుండి 40 స్కానింగ్ పరీక్షలు చేస్తారని ఆరోపణలు ఉన్నాయి. స్కానింగ్ మిషన్స్ ఒకరి పేరునఉంటాయి నిర్వహించడం మాత్రం అర్హతలు లేని డాక్టర్స్ లేదా డాక్టర్ అమ్మ.ఇదే బజారులో ఓ సర్జన్ దందా మొత్తంగా గర్భవిచ్చిత్తి దుకాణమే అనే టాక్ నడుస్తోంది.ఈ తతంగం మొత్తం జిల్లా కేంద్రంలో శరా మాములు కావడం,జిల్లా ఆరోగ్య అధికారులు నియంత్రించ లేకపోవడం, కేంద్ర రాష్ట్ర విభాగాలు వచ్చి ఆకస్మిక తనిఖీలు చేయగా తీగ లాగితే డొంక కదిలినట్లు అయ్యింది..

**భ్రూణహత్యా నిరోదక కమిటీల**
### తీరు ఆశాజనకంగా ఉండాలి..

ముఖ్యంగా మహిళా శిశువు సంక్షేమ శాఖ వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు రెవెన్యూ,శాఖల అధికారులు జిల్లా కేంద్రంలోని స్కానింగ్ సెంటర్ లపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.. ఆ కమిటీలు అంటే ప్రైవేట్ హాస్పిటల్స్ కు భయం ఉంటుంది.. కాని లేకపోవడం వెనుక క్షేత్ర స్థాయిలోవారి పర్యవేక్షణ లేక పోవడం, అక్రమ స్కానింగ్ సెంటర్ లను సీజ్ చెయ్యక పోవడం వలన. ఆరోగ్య అధికారుల, మరియు ప్రత్యేక కమిటీ ల చిత్త శుద్ధి పై పలు అనుమానాలకు తావిస్తోంది.కనీసం కేంద్రం రాష్ట్ర బృందాల ఆకస్మిక తనిఖీల తోనైనా అధికారులు అప్రమత్తం అవుతూ..జిల్లా కేంద్రం లోని స్కానింగ్ సెంటర్ ల దందాను. మరియు ఎలిజిబులిటీ లేకుండా అడ్డగోలు డయాగ్నసిస్ లు రిపోర్టులు ఇస్తూ జనాన్ని బురిడీ కొట్టించే డాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారా! లేదో వేచి చూడాలి..

# కాంగ్రెస్ పార్టీలో చేరిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న



**తొలి సమయం ఖమ్మం బ్యూరో డిసెంబర్ 20:**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో జాయిన్ అయినారు.వీరితో పాటు ఖమ్మం నగర పి ఆర్ ఎస్ ఎస్ సి సెల్ అద్యక్షులు తొగరు భాస్కర్ సహాయ కార్యదర్శి తొగరు రమేష్,నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు చేరినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న ని కండవకప్పి సాదరంగా ఆహ్వానించినారు. 46వ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటదని డివిజన్ అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పినారు. ఈ సందర్భంగా 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ గౌరవ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు 46వ డివిజన్ సారధి నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం 46వ డివిజన్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాలకు ఆకర్షతుడినై ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయినాను. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,46 వ డివిజన్ అద్యక్షులు షేక్ రజి భాయ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు జిల్లా మైనారిటీ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ కోసూరి రమేష్ గౌడ్,వాలబోయిన వేంకటేశ్వర్లు మరియు 46 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్**

**54మందికి రూ.13.81 లక్షల పంపిణీ**



**తొలి సమయం ఖమ్మం డిసెంబర్ 20:**
ప్రైవేటు, కార్పొరేట్ హాస్పిటల్లలో చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఎంఆర్ఎఫ్) చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు అందజేశారు. నగరంలోని గట్టయ్య సెంటర్లో గల క్యాంప్ ఆఫీసులో 54 మంది లబ్ధిదారులకు కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ చెక్కులు పంపిణీ చేశారు. తద్వారా మొత్తం రూ. 13లక్షల 81,500 మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కొప్పుల చంద్రశేఖర్, బొర్రా రాజశేఖర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పేదల పక్షాన నిలుస్తోందని తెలిపారు. అర్హులందరికీ లబ్ధి చేకూరుస్తోందని, ఆపత్కాలంలో అండగా నిలుస్తోందని అన్నారు. ఆరోగ్య భరోసానందిస్తూ.. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను.. సకాలంలో లబ్ధిదారులకు అందేలా చూస్తోందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు.. మేలు జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఏన్కూరు మండలాధ్యక్షులు స్వర్ణ నరేందర్, కూసుమంచి మండలాధ్యక్షులు మట్టె గురవయ్య, నాయకులు కోసూరి శ్రీను, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, చల్లా రామకృష్ణారెడ్డి, కన్నెబోయిన సీతారాములు, రాయల పుల్లయ్య, మోషే, ఎయిర్టెల్ నరసింహారావు, కాంపాటి రమేష్, బోడ శ్రావణ్, సురేష్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాలు పట్టాలు కలెక్టరేట్

# ముందు ధర్నాను జయప్రదం చేయండి



**తొలి సమయం హనుమకొండ డిసెంబర్ 20 :**
ఇండ్ల స్థలాలు, పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంచాలని రేపు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి, అని పార్టీ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు కారు ఉపేందర్ పిలుపు నిచ్చారు సూర్జిత్ నగర్ లో జరిగింది, ఈ సమావేశంలో కారు ఉపేందర్ మాట్లాడుతూ సువిశాల భారత దేశంలో పేదవారికి ఉండడానికి కనీసం 100 గజాల స్థలం లేక నిలువ నీడ లేక దిక్కులేని పరిస్థితిలో దినదిన గండంగా పేద ప్రజలు బతుకుతున్నారని, పెరుగుతున్న నిత్యవసర ధరలు, ఖరీదైన విద్య వైద్యం ఉపాధి లేక ఫీజులు కట్టలేక సతమతమవుతున్న పేదలకు ఇంటి అద్దె కట్టడం భారంగా మారిందని, ఈరోజు పట్టణాలలో కుల మతాలవారీగా ఇంటి అద్దెలు కూడా ఇవ్వడం లేదు, కుటుంబ సభ్యులు ఎవరైనా చనిపోయిన ఇంటి యజమానులు అద్దెకు ఉన్న వారిని శవాన్ని ఇంట్లో ఉండనివ్వకుండా వెళ్ళగొడుతున్నారు అలాంటి వారి బాధలు వర్ణనాతీతం, ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన ఇండ్ల వాగ్దానాలను నెరవేర్చకపోవడం వలన ఇండ్లు లేని పేదల సంఖ్య పెరుగుతుందని, ఇంటి స్థలాలు లేక నిస్సహాయ స్థితిలో ఉండిపోతున్నారని, అందుకే సిపిఎం కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట మండలంలో అన్ని వార్డులు, గ్రామాలలో సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి రాజకీయాలకతీతంగా అర్హులైన పేద వారందరికీ ఇండ్లస్థలాలు ఇచ్చి, ఇందిరమ్మ ఇల్లు కట్టి ఇవ్వాలని, ప్రభుత్వ భూములను రక్షించి పేదలకు పంచాలని, సర్వేనెంబర్ 579 కందుల బండ భూమికి హద్దులు నిర్ణయించి కంచవేసి భూ కబ్జాదారుల నుండి ఆ భూమిని రక్షించాలని, ఇప్పటికే పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పంచాలని, న్యూ శాయంపేటలో డబుల్ బెడ్రూంల నిర్మాణంలో భూములు కోల్పోయిన దళితులకు వెంటనే డబుల్ బెడ్రూంలు కేటాయించాలని,జీవో నెంబర్ 58 ప్రకారం అర్హులైన అందరికీ పట్టాలు ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో తేదీ 21/12/2024 శనివారం రోజున కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను మండలంలోని పేద ప్రజలందరూ హాజరై కలెక్టర్ కు దరఖాస్తులు ఇచ్చి ఈ ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం కారు ఉపేందర్ విజ్ఞప్తి అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం సభ్యులు దార్ణ ప్రభాకర్ వంగ సదానంద కేతమ్మ లక్ష్మణ్ వనమాల రజిత షర్ఫుద్దీన్ పార్వతి రామప్ప తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాలకు మహర్దశ

**పార్వతీపురం,డిసెంబర్20:** గిరిజన ప్రాంతాలకు మహర్దశ దక్కింది. తరచూ డోలీలో ప్రయాణించే ప్రమాదం నుంచి బయటపడనున్నారు. రాష్ట్ర ప్రజల కష్టాలు తీరాలని తిరుపతి కొండ ఎక్కినప్పుడు మొక్కుకున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం మక్కువ మండలం పనసభద్ర పంచాయతీ బాగుజోల గ్రామంలో ఆయన పర్యటించారు. గిరిజన ప్రాంతాల్లో స్వయంగా పర్యటించిన పవన్.. ప్రధాన మార్గం నుంచి బాగుజోల గ్రామానికి నడిచి వెళ్లారు.. గిరిజనుల కష్టాలను స్వయంగా చూసి తెలుసుకున్నారు.. గిరిజనులకు డోలీ మోతలు తప్పేలా కొత్త రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. అనంతరం నూతన రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన గ్రామాల్లో సుమారు రూ.36.71 కోట్ల వ్యయంతో, 39.32 కి.మీ. మేర నూతన రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు.. తద్వారా 55 గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. 2017 పోరాట యాత్ర సమయంలో గిరిజన ప్రాంతాల్లో పర్యటించినప్పుడు కొన్ని సమస్యలు చూశానని పవన్ తెలిపారు. తాగునీరు, రహదారులు లేక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టారు గానీ.. ఇక్కడ రోడ్లు మాత్రం వేయలేకపోయారని వైకాపా పాలనను విమర్శించారు. గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పవన్ అన్నారు. కూటమి ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోయినా గిరిజన ప్రాంతాల్లో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. సుందరమైన జలపాతాలు ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసుకోవాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. తన అభిమానులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు..అయితే, ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతుండగా.. ఓజీ.. ఓజీ.. అంటూ ఆయన అభిమానులు నినాదాలు చేశారు.. వెంటనే వారికి స్వీట్ వార్నింగ్ ఇచ్చిన ఆయన.. ఓజీ.. ఓజీ.. అని అరవకండి.. నన్ను పని చేసుకోనివ్వండి అని సూచించారు.. నేను డిప్యూటీ సీఎంను అయినా.. ఇంకా సీఎం సీఎం అని అరుస్తున్నారు.. ఇది సరైంది కాదని హితవు చెప్పారు.. ఇక, తిరుబాటును, భాషను నేర్పించిన నేల ఇది.. మీరు సినిమాల మోజులో పడి? హీరోలకు జేజేలు కొట్టడం కాదు.. మీ జీవితాల మీద దృష్టి పెట్టండి అని సూచించారు.. ఇక, మాట్లాడితే అన్నా మీసం తిప్పు.. మీసం తిప్పు అంటారు.. నేను మీసం తెప్పితే రోడ్ల పడవు చాతీ మీద కొట్టుకుంటే రోడ్లు పడవు.. నేను ప్రధాని, ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి చెబితే రోడ్లు పడతాయి.. అందుకే నన్ను పని చేయనివ్వండి అంటూ విజ్ఞప్తి చేశారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. 2019లో నన్ను గెలిపించలేదు? పరీక్షించారు నిలబడతాడో లేదో అని.. అది మంచిదే అన్నారు.. రోడ్ల నిర్మాణంలో క్వాలిటీ ఉందో మీరు చెక్ చేస్తూ ఉండాలి.. గొడవ పెట్టుకోండి అని సూచించారు.. డోలిలో గర్భిణీలు చనిపోతే నా చెల్లి, అక్క చనిపోయినంత బాధపడే వాడిని అంటూ గుర్తుచేసుకున్నారు పవన్ కల్యాణ్..

## కేంద్ర హెూం శాఖ అమిత్‌షా

# దిష్టిబొమ్మ దహనం

**తొలి సమయం ఖమ్మం డిసెంబర్ 20:**



దేశానికి హెూం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు. మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం అని ఆరోపించారు. అమిత్ షాకు కేంద్ర హెూంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న

# విద్యార్థినికి పరామర్శ



**తొలి సమయం ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 20:**
ఖమ్మం దానవయిగూడెం బీసీ గురుకులంలో ఎలుకలు గాయపరచడంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిని ఖమ్మం మమతా హాస్పిటల్లో పరామర్శించిన జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల. హాస్టల్లో ఉన్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, శుభ్రత గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తూ గురుకులాల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులను అద్వానంగా వదిలివేస్తున్నారు అని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా నాయకులు బండారు రామకృష్ణ, నగర కమిటీ ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్ రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్, నగర కమిటీ సెక్రటరీ లింగాల పుల్లారావు దుండుగుల నాగరాజు,నారపోగు ప్రభాకర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గంజి ఉదయ్, ప్రధాన కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

## పత్రీజీ ధ్యానయుగం

## మహెూత్సవ జండా ఆవిష్కరణ..

**తొలి సమయం అనుమకొండ డిసెంబర్ 20:**



హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో పిరమిడ్ స్పిరిచ్యుయల్ సొసైటీస్ మువ్మెంట్ మరియు ది పిరమిడ్ స్పిరిచ్యుయల్ ట్రస్ట్ మరియు కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన "పత్రీజీ ధ్యాన మహాయుగం - ఎవు" ధ్యాన మహెూత్సవాలను జెండా ఊపి ప్రారంభించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి సతీమణి శ్రీమతి నాయిని నీలిమ రెడ్డి ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి బంక సరళ యాదవ్,మండల సమ్మయ్య,పిరమిడ్ ధ్యాన కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న సంస్థ గత ఎలక్షన్లలో చిట్యాలలో
# బిజెపి జెండా ఎగరడం ఖాయం

**బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్**



**తొలి సమయం పెద్ద వంగర డిసెంబర్ 20**
పెద్దవంగరం మండలం చిట్యాల గ్రామంలో ఈరోజు బిజెపి పార్టీ సంస్థ గత ఎలక్షన్ల గురించి బూత్ కన్వీనర్లు ఎన్నుకున్న తర్వాత బొమ్మనమైన సుధాకర్ మరియు బిజెపి రిటర్నింగ్ అధికారి సుంకరనేని కోటేశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు మాట్లాడుతూ ఈసారి పెద్ద వంగర మండలంలో సర్పంచ్ మరియు ఎంపీటీసీ స్థానాలకు దాదాపు పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బూత్ కన్వీనర్లను ఎన్నుకొని వాళ్లకు కన్వీనర్ పత్రాలను అందజేసినారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి మహమ్మద్ రహీముద్దీన్ మరియు బూత్ కన్వీనర్ దేశెట్టి వెంకటనారాయణ బూత్ కన్వీనర్ రాపోలు అన్వేష్ బూత్ కన్వీనర్ ఆవుల పవన్ పెందోట యశ్వంత్ శంకర్ అన్నపూర్ణ యాకయ్య పోతుగంటి రామ్మూర్తి ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ
# కార్యదర్శిగా రాపోలు శ్రీనివాస్

**తొలి సమయం తొర్రూరు డిసెంబర్ 20**



మహాబాద్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు 50 వేల సభ్యత్వంతో రహస్య బ్యాలెట్ పద్ధతిలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరిగింది అట్టి ఎన్నికల్లో రాష్ట్ర అధ్యక్షులుగా టి రాజకుమార్ గెలుపొందారు. అదే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా నూతన కార్యవర్గాన్ని ఈనెల 17న హైదరాబాదులోని హరిహర కళాభవన్ లో ఎన్నుకొని ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న సమక్షంలో మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం చిన్న వంగర గ్రామానికి చెందిన రాపోలు శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకొని ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాపోలు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందున పద్మశాలి కుల బాంధవుల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా రాపోలు శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల మండల పద్మశాలి కుల బాంధవులు ఆయనను అభినందించి, హర్షం వ్యక్తం చేశారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కు సంపూర్ణ మద్దతు
## తెలియజేసిన టీపీటీఫ్ పెద్ద వంగర మండల శాఖ

**తొలి సమయం మహబూబాబాద్ డిసెంబర్ 20:**




జిల్లా కేంద్రం లో గత 12 రోజులు గా తమ న్యాయమైన డిమాండ్స్ తీర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు టీపీటీఫ్ మండల శాఖ తరుపున సంగీబావం, మద్దతు తెలియజేయడం జరిగింది... ఈ సందర్భంగా టీపీటీఫ్ నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్ట్ ఆదేశాల ను అమలు చేయకుండా సమగ్ర శిక్ష ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారన్నారు... సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలనీ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారిని విద్యా శాఖ లో విలీనం చేయాలనీ, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, విద్యా రంగం లో క్రియాశీల పాత్ర పోషిస్తున్నా కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..కార్యక్రమం లో టీపీటీఫ్ రాష్ట్ర కౌన్సిల్లర్ సోమారపు ఐలయ్య, జిల్లా కార్యదర్శి పెండ్లి రవీందర్ రెడ్డి, మండల అధ్యక్షులు చిక్కాల సతీష్, మండల ప్రధాన కార్యదర్శి వొళ్ళాల శ్రీనివాస్, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, సంతోష్, నిరంజన్, రమాదేవి, కరుణ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

**దంతాలపల్లి తొలి సమయం డిసెంబర్ 20**



దంతాలపల్లి మండలంలోని రామానుజా పురం గ్రామానికి చెందిన పొడుపుగంటి ఉప్పలయ్య తండ్రి చంద్రయ్య కి సహకారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి ఏఎంసీ వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల అధ్యక్షులు భట్టు నాయక్ .జిల్లా. నాయకులకు గురుపాల్ రెడ్డి. మద్దుల రాంరెడ్డి. కొత్త కొమురవెల్లి దంతాలపల్లి మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. నవీన్ రెడ్డి.ఓలాద్రివెంకట్ రెడ్డి. మురళి. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్.యూత్ నాయకులు.సాయి.అజయ్. సంపత్. రామానుజపురం గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లం శ్రీను.మల్లం బిక్షం మల్లం భద్రయ్య.అక్కిరెడ్డి ప్రదీప్ రెడ్డి.ఉప్పుల మల్లయ్య.పులి మల్లయ్య.మల్లం భద్రయ్య.మరియు తదితరులు పాల్గొన్నారు

# అమిత్ షా పై బిజెపి ప్రభుత్వం చర్య తీసుకోవాలి

**-విద్యార్థి నిరుద్యోగ జేఏసి జిల్లా చైర్మెన్ పంతం విజయేందర్**

**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్20**



భాధ్యతాయుతమైన హెూం మంత్రి పదవిలో ఉన్న అమిత్ షా పార్లమెంట్ లో మాట్లాడుతూ అంబేడ్కర్ పేరును ప్రస్తావించడం ఫ్యాషన్ అయిపోయిందని, ఆయన పేరుకు బదులు దేవున్ని తలిస్తే స్వర్గానికైనా వెళతారని అనడం అత్యంత హేయమైన చర్య అని విద్యార్థి నిరుద్యోగ జేఏసీ మహబూబాద్ జిల్లా ఛైర్మెన్ పంతం విజయేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నవభారత నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ తన కుటుంబం,వ్యక్తిగత జీవితాన్ని సైతం ధార పోసి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందిస్తే ఆ రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు ,పదవిని పొంది ఇప్పుడు ఆయన పేరును ప్రస్తావించడాన్ని శంకించడం సిగ్గుచేటని, ఇటువంటి వెన్నుపోటుదారులకు ఇండియాలో ఉండే నైతిక అర్హతే లేదని, ఇలా అంబెద్కర్ ను ఒక వర్గానికే పరిమితం చేయడానికి చూస్తున్న కుహనా మేధావులు ఆ మహానీయుని గురించి పూర్తిగా చదవాలని పేర్కొంటూ తాను తక్షణమే క్షమాపణ చెప్పి, తన పదవికి రాజీనామా చేసి ఈ దేశాన్ని వదిలి తాను భావిస్తున్నట్లు స్వర్గానికే వెళ్లాలని అన్నారు.

## వితంతు మహిళలకు పెన్షన్స్ అందజేయాలి

**మండల కేంద్రంలో ఎంపీడీవోకు వినతిపత్రం**





**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్ 20:**
దంతాలపల్లి మండలంలోని వితంతు మహిళలకి గత ఐదు సంవత్సరాల నుండి పెన్షన్ రానటువంటి వారందరిని సమీకరించి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి సభ్యులు కామ్రేడ్ అలవాల వీరయ్య మండల కార్యదర్శి బండి శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగింటి మోహన్ ఆధ్వర్యంలో ఎంపీ డి ఓ కు వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మండలంలోని వృద్ధాప్య పెన్షన్ వికలాంగ్ పెన్షన్ వితంతు పెన్షన్స్ అర్హులకు తక్షణమే అందించాలని ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ తక్షణమే మంజూరు చేయాలని అన్నారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు ప్రతి మహిళకు 2500 రూపాయలు తక్షణమే ఇవ్వాలని అన్నారు గ్రామాల్లోపల పారిశుధ్యం పేరకపోయి ఉన్నది పారిశుధ్య కార్యక్రమాలు చేస్తూ వాటర్ ట్యాంకులను శుభ్రపరుస్తూ పారిశుధ్య కార్మికుల వేతనాలను చెల్లించాలి అన్నారు వీధి దీపాలు లేనటువంటి గ్రామాలకు వీధి దీపాలను తక్షణమే ఏర్పాటు చెయ్యాలి అన్నారు స్పెషలాఫీసర్ పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య కార్మికులు తక్షణమే ప్రజా సమస్యని పరిష్కరించాలనిఅన్నారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు ఇండ్ల స్థలాల పోరాటం చేస్తామని ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల అమలు చేయని పరిస్థితి వస్తే ఈ ప్రభుత్వం మీద దశలవారీగా పోరాటం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోపల సిపిఎం పార్టీ నాయకులు కొమ్మినేని రామేశ్వరం గారు కొమ్మినేని వెంకటరమణ శ్రీధర్ సోమలింగం దుబ్బాకుల లక్ష్మయ్య మేకల వీరభద్రంగా కారపాటి వెంకన్న ఎస్కే బాబు రాంబాబు కృష్ణ మధు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీగా మారిన స్టేషన్ ఘనపూర్

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్ బాబు**

**ముఖ్యమంత్రి రేవంత్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 20:**



స్టేషన్ ఘనపూర్ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈరోజు అసెంబ్లీ సమావేశాలలో భాగంగా మున్సిపల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు అసెంబ్లీ వేదికగా స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకువచ్చి స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు మరిసారి ధన్యవాదములు తెలిపారు.

## సుభాష్ నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 20 :**



ప్రజా పాలన లో భాగంగా సుభాస్ నగర్ గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నిర్వహించారు ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో ఇండ్ల వద్దకు వెళ్లి సర్వే నిర్వహించారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీ రజనీకాంత్ వీరబాబు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## పరిమళించిన మానవీయానికి
# ప్రతీక ఖమ్మం జిల్లా కలెక్టర్

**నాలుగు చక్రాల బండి పై పల్లీలు అమ్ముకునే దివ్యాంగురాలికి రూ.లక్ష రుణం**



**తొలి సమయం ఖమ్మం డిసెంబర్ 20:**
ఖమ్మం త్రీ టౌన్ జహీర్ పుర చౌరస్తాలో దివ్యాంగురాలు దుంగ్రోత్ కమల నాలుగు చక్రాల బండిపై పల్లీలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఖమ్మం నగరంలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటిస్తున్న సందర్భంలో దివ్యాంగురాలు కమలమ్మ పల్లీ బండి వద్ద కారులో ఆగారు. కలెక్టర్ అంటే ఎవ్వరో తెలియని కమల పల్లీలు కావాలా సార్ అని అడగటంతో... ఓ చిరునవ్వు నవ్వారు. దివ్యాంగురాలు కమల కుటుంబ పరిస్థితిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నేను మా అమ్మ మాత్రమే ఉన్నాం సార్ అంటూ తన దుర్భర జీవితాన్ని వివరించింది. స్పందించిన కలెక్టర్.. నీ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటా ఇచ్చి వెళ్లారు. తర్వాత కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు ఫోన్ చేసిన కలెక్టర్, జమలమ్మకు రుణం అందించే ఏర్పాట్లు చేయాలని సూచించి పరిమళించిన మనవీయానికి ప్రతీకగా నిలిచారు..దీంతో మెప్మా డీఎంసీ సుజాత, టీఎంసీ సుజాత, సీవో రోజా ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న బ్యాంక్ తో మాట్లాడి కేవలం ఐదురోజుల్లోనే రూ.1లక్ష వ్యాపార రుణం చెక్కును గురువారం అందించారు. త్వరలో కమలతో కూరగాయాల వ్యాపారం ఏర్పాటు చేసేందుకు కార్యచరణ చేశారు.

# తొర్రూర్ పెద్ద చెరువును
# ఆక్రమణల నుండి కాపాడండి

**ఎస్ ఆర్ ఎస్ పి .డి ఈ కి వినతిపత్రం ఇచ్చిన జాటోత్ సురేష్**

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 20**



తొర్రూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెద్ద చెరువు (ఊట చెరువు) ఆక్రమణలకు గురవుతుంది కావున చెరువులను కాపాడవలసిందిగా తొర్రూర్ ఎస్సారెస్పీ డి ఈ కి శుక్రవారం రోజున తొర్రూర్ మండల నివాసి జాటోత్ సురేష్ వినతి పత్రం,ఇచ్చినారు. చెరువుశిఖాల్లో ఇంటి జాగాలకు వ్యవసాయ భూములకు ఆక్రములకు గురి అవుతున్నది కావున ఆక్రమణదారుల నుండి చెరువు శిఖం భూములను లను కాపాడగలరని కోరుచున్నాం.

## ప్రజా పాలనలో ముందస్తు అరెస్టు సిగ్గుచేటు

**మా హక్కుల కోసం అడిగితే అరెస్టు చేస్తారా**

**పలు డిమాండ్లతో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు**

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు బందు మహేందర్ డిమాండ్**

**తొలి సమయం తొర్రూర్ డిసెంబర్ 20**




శుక్రవారం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది దానిలో భాగంగా పోలీసులు గురువారం అర్ధరాత్రి బందు మహేందర్ ఇంటికి వచ్చి ముందస్తుగా అరెస్టు చేయడం సరికాదు ఇదెక్కడి ప్రజాపాలన అని అన్నారు.మా డిమాండ్స్ సంక్షేమ హాస్టల్లు, గురుకులాలు లో ఫుడ్ పాయిజన్ అయ్యి చనిపోతున్న విద్యార్థుల ను పట్టించుకోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీ రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి.విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. ముందస్తుగా ఎంత మందిని అరెస్టు చేసిన మా ఆందోళనలు ఆగవు. ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం అరెస్టు చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులను బేశరత్తుగా విడుదల చేయాలి.

## కాంగ్రెస్ నాయకుడు గోనెల రాములు మృతి

**సంతాపం తెలిపిన వైస్ ఏఎంసీ చైర్మన్**

**తొలి సమయం దంతాలపల్లి డిసెంబర్20**



దంతాలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోనెల రాములు అనారోగ్యం తో మృతి చెందారు ఏఎంసి వైస్ చైర్మన్ దంతాలపల్లి మండల అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఆయన పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్మువాసు. దంతాలపల్లి మాజీ ఎంపీటీసీ నెమ్మది యాకన్న. డాక్టర్ వెంకటేశ్వర్లు. సాయి. రవి. వెంకన్న. కందుకూరు మహేష్. మరియు తదితరులు పాల్గొని వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం



**తొలి సమయం వరంగల్ డిసెంబర్ 20 :**
పార్లమెంట్ లో కేంద్ర మంత్రి స్థానంలో ఉన్న అమిత్ షా గారు సభలో భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానిస్తూ కించపరచడం జరిగింది. పదేపదే సభలో అంబేద్కర్ అంబేద్కర్ అనే బదులు దేవుడిని మొక్కుతే కోరికలైనా తీరుస్తాడు అంటూ సంబోధిస్తూ అవమానపరచడం జరిగింది. ఈరోజు భారతదేశంలో అందరూ స్వేచ్ఛగా, సమానత్వంగా, ప్రేమ పూర్వక వాతావరణం, లో జీవిస్తున్న నందుకు కారణమైన భారత రాజ్యాంగాన్ని నిర్మించిన బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన అమిత్ షా కు నిరసనగా ఈ రోజు చంద్రుగొండ లో డా"అంబేద్కర్ విగ్రహం ముందు కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు బక్కి కుమార స్వామి , బక్కి శివ కృష్ణ డివిజన్ స్టూడెంట్ అధ్యక్షులు, నాయకులు బక్కి స్వామి, సాంబశివరాజు ,సతీష్ ,రాజశేఖర్, రాజేందర్,నరసిగం,బెజ్జంయకంబ్రం,అలిమ్‌రాజ్,అరుణ్,చిలువేరు అశోక్, పసుల అశోక్ ,ఎరుకల పిచ్చయ్య , దాసరి అశోక్, బక్కి రాకేష్ ,పృథ్వి రాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు

## పౌరులకు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని నేర్పాలి



**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 20:**
పౌరులకు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని నేర్పాలని సంఘసంస్కర్త సామాజికవేత్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ అన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని తెలంగాణ స్కూల్ ప్రాంగణంలో జిల్లా సెక్రటరీ ఎం శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎల్వోసీ లీడర్ ఆఫ్ కోర్స్ ఏం గిరిజా దేవి ఇన్ భారత్ సాయి నిరంజన్ భాస్కర్ కృష్ణ సుధాకర్లు వారం రోజులు జరిగిన బేసిక్స్ స్కౌట్స్ అండ్ మాస్టర్స్ కోర్స్ నందు శిక్షణ పొందారు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలతో పాటు మానుకోట ఉపాధ్యాయులు కూడ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖండేల్వాల్ మాట్లాడుతూ.. స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.స్కౌట్స్ గైడ్స్ ఉద్దేశం నిజాయితీగల పౌరులను తయారు చేయడం అన్నారు నువ్వు చేసిన సేవా సంపదను పంచాలని అన్నారు నిత్య జీవన నైతిక విలువలు మానవులతో పాటు జంతువులను పర్యావరణ పరోపకార పనులు, సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో కూడిన సేవ చేసే తత్వాన్ని పెంపొందించే విధంగా సహాయం చేస్తానన్నారు.

### అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న
## డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**తొలి సమయం ఇల్లందు డిసెంబర్ 20:**
కారేపల్లి మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి, కేలోత్ రవి గురు స్వామి ల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని మాట్లాడారు స్వాములందరకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నలభై రోజులు కఠినదీక్షతో ఏకభుక్త%శీ% తో, కటిక నేలపై పడుకుని, పాదరక్షలు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని మరువకుండా ఉండి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అందరికీ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్, బొబ్బలు ఉపేందర్,గోపికృష్ణ గురు స్వామి, దేగల కృష్ణ గడ్డమీది లింగయ్య, కన్నబోయిన ఉపేందర్ రామారావు శేఖర్ వెంకటేష్, రాము నవీన్ వినోద్ రాజేష్ గణేష్ లోకేష్ ఆదినారాయణ నవీన్ కృష్ణమూర్తి నగేష్ రాము అయ్యప్ప స్వాముల బంధువులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులా..

**- కక్షసాధింపులపై కాదు ప్రజాపాలనపై దృష్టి పెట్టండి - మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**తొలి సమయం హన్మకొండ డిసెంబర్ 20 :**
హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన పక్కన పెట్టేసి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ద

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే కాళేశ్వరం ప్రాజెక్ట్ లక్ష కోట్ల అవినీతి అన్నాడు..ఫోన్ టాంపరింగ్ కేసులన్నాడు..డ్రగ్స్ అని ఆర్భాటం చేశాడు ఒక్కటి కూడా రుజువు చేయలేక పోయిండు..ఇప్పుడు కొత్తగా ఈ కార్ రేస్ లో అవినీతి అని కొత్త డ్రామా మొదలు పెట్టాడు..శుక్రవారం వస్తె కొత్త డ్రామా మొదలు పెట్టి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నాడు. ఎవరైనా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అక్రమకేసులు పెట్టి అరెస్టులు చేయడం తప్ప ప్రజాపాలనపై దృష్టి పెట్టింది లేదు. ఈ కార్ రేస్ లో అవినీతి జరిగితే అసెంబ్లీలో చర్చపెట్టమని ఈ రోజు కూడా అసెంబ్లీ అడిగితే దానికి సమాధానం లేదు పైగా అసెంబ్లీ సాక్షిగా పేపర్లతో.బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి చేశారు. ప్రపంచ దేశాలలో జరిగే ఈ కార్ రేసింగ్ ని ఇండియాలో మన హైదరాబాద్ లో జరిగేలా కృషి చేసిన ఘనత కేటీఆర్ గారిది.. ప్రపంచపటంలో తెలంగాణలోని హైదరాబాద్ ని నిలబెట్టిన ఘనత కేటీఆర్ గారిది.. కేటీఆర్ గారి నాయకత్వంలో ఐటి,ఇండస్ట్రియల్,ఫార్మా రంగాలు ఎంతో అభివృద్ధి చెందాయి. వేములవాడ రాజన్న సన్నిధిలో మీటింగ్ పెట్టి నీ ఒక్కని ప్లేట్ భోజనానికి రూ.32000/- బిల్లు పెట్టినవు.100 మందికి రూ.32 లక్షల బిల్లు పెట్టారట దానిపైన ఎంక్వైరీ లేదు. ఆరునెలల నుండి ఏదో అక్రమ కేసు పెట్టి కేటీఆర్ గారిని అక్రమ అరెస్ట్ చేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి.. నీకు దమ్ముంటే కేటీఆర్ ని అరెస్ట్ చేసి చూడు..ఏమవుతాదో తెలుస్తది..

**గ్రామాలలో పర్యటించండి అప్పుడు తెలుస్తది మీ పరిస్థితి..మీ పార్టీ పరిస్థితి..**

ఇప్పటికి గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న సంఘటనలపై చర్చించే సమయం నీకుండదు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ లో 20 లక్షల సాంక్షన్ చేయడానికి 5లక్షలు అడుగుతున్నారనట దానిమీద ఎంక్వైరీ చెయ్.. గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు ఇవ్వలేదు..వారికి కుటుంబాలు రోడ్డుపైన పడుతున్నాయి.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రైతుబంధు పైసలు 7 వేల పొంగులేటి ఇవ్వలేదా.. పొంగులేటిపై జరిగిన ఈడిదాడులు సంగతి ఏంది. ఇప్పటికైనా ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపులు ఆపి ప్రజాపాలనపై,రాష్ట్ర అభివృద్ధికై దృష్టి సారించితే మంచిది.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలపై చట్టంపై
# ఆదివాసీ ఎంఎల్ఏలను,మంత్రులను ప్రశ్నించండి

### తుడుందేబ్బ రాష్ట్ర అధ్యక్షులు డా.మైపతి.అరుణ్ కుమార్



**తొలి సమయం, నర్సంపేట డిసెంబర్ 20 :**
ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యం లో చంద్రు గొండ మండల కేంద్రం లో సున్నం శోభన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశం లో హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డా. మైపతి అరుణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివాసీ నిరుద్యోగులు ఉద్యోగాలు లేక షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు రాక ఏజెన్సీ సర్టిఫికెట్ లు లేక దినసరి కూలీలుగా మారి గోస పడుతున్న కానీ ఆదివాసీ ఎంఎల్ఏ లు మంత్రులు పట్టించుకోవడం లేదు అని అన్నారు.భారత రాజ్యాంగం లో షెడ్యూల్ 5 ప్రకారం ఏజెన్సీ ప్రాంతం లో 29 శాఖలో 155 రకాల ఉద్యోగాలు ఆదివాసీల చేత భర్తీ చేయాలి దానికి 29 శాఖలో ప్రత్యేక జీఓ లు ఉన్న కానీ రుల్ ఆఫ్ రిజర్వేషన్ లో నూతన జోనల్ విధానం 317 జీఓ ద్వారా జనరల్ నోటిఫికేషన్ లు ఇచ్చి ఆదివాసీలకు అన్యాయం చేస్తున్నారు అన్నారు కనీసం దీనిని ఆదివాసీల హక్కు గా ఆదివాసీ ఎంఎల్ఏ లు అసెంబ్లీలో మాట్లాడే దిక్కు లేదు అన్నారు. కొమరం భీం చిందించిన నెత్తుటి సాక్షిగా వచ్చిన రిజర్వేషన్ పలలాలో ఎంఎల్ఏ లుగా గెలిచి ఎంజాయ్ చేస్తున్నారు అని అన్నారు. మీ జాతి రక్షణకు ట్రైబల్ అడ్వైసర్ కమిట్ (%టూజ%) తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలపై చట్టం చేయ వలసిన బాధ్యత మీ పై లేదా అని ధ్వజమెత్తారు. ఆదివాసీ సమాజం ఎంఎల్ఏ లను మాత్రులను ప్రశ్నించాలని అన్నారు, దీనిలో భాగంగా ఈ అంశంపై త్వరలో హైద్రాబాద్ కేంద్రంగా ధర్నా కార్య క్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమం లో నేతలు కొంద్రు రామకృష్ణ రాజిని వెంకటేశ్వర్లు కోరేం కృష్ణ కొంద్రు రాములు నేతి సమ్మయ్య,కాక సురేష్,కోడెం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ పై కేసు అక్రమం

**రాజకీయ కక్ష సాధింపులో భాగమే ఈ దుశ్చర్యలు**

**రేవంత్ సర్కారు ఆగడాలను అడ్డుకుంటాం**

**ఫార్ములా - ఈ రేస్ తో హైదరాబాద్ కు 700కోట్లు లాభం వచ్చింది**

**బీఆర్ఎస్ ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు దిగుతున్న రేవంత్ సర్కార్**

**ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదు**




**తొలి సమయం ఖమ్మం జిల్లా బ్యూరో డిసెంబర్ 20:**
ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ మీడియా సమావేశంలో కేటీఆర్ పై బనాయించిన అక్రమ కేసు పై తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జడ్పీ చైర్మన్ కమల్ రాజ్, గుండాల (ఆర్.జే.సి) కృష్ణ ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్ లో అవకతవకలకు పాల్పడ్డారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ప్రభుత్వం పెట్టిన కేసు అక్రమమని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: కేటీఆర్ పై నమోదు చేసిన కేసు రాజకీయ కక్ష లో భాగమేనని విమర్శించారు. ఈ రకమైన కాంగ్రెస్ దుశ్చర్యలు బీఆర్ఎస్ నేతల నైతిక స్తయిర్యాన్ని దెబ్బతీయలేవని పేర్కొన్నారు. కేటీఆర్ అంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వణుకు పుడుతోందని, ప్రజాసమస్యలపై ఆయన సాగిస్తున్న పోరాటాలకు భయపడి కేసులతో వేధిస్తోందని ధ్వజమెత్తారు. కేటీఆర్ పై తప్పుడు కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బీఆర్ఎస్ నేతలు ఏదైనా ప్రశ్నిస్తే తట్టుకోలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం దబాయింపు ధోరణితో విచారణల పేరిట అక్రమ కేసులు పెడుతుందని వారు ఆరోపించారు. రాష్ట్రం కోసం, రాష్ట్ర ఇమేజ్ పెంచడం కోసం కేటీఆర్ పని చేస్తే.. ఇవాళ కేటీఆర్ మీద అన్యాయంగా కేసు పెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాక్షసానందం పొందుతోందని ఎద్దేవా చేశారు.ఫార్ములా %-% ఈ కార్ రేసింగ్‌పై అసెంబ్లీలో చర్చకు పెడితే సమాధానం చెప్పేందుకు రెడీగా ఉన్నట్లు కేటీఆర్ స్పష్టం చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సీఎం నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ ను దెబ్బతీయలేరని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుర్మార్గ విధానాలకు, ఆగడాలకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు పోరాడుతాయని హెచ్చరించారు. ప్రజాస్వామ్యవాదులంతా కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడాన్ని ఖండించాలని మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, బానోతు చంద్రావతి, మాజీ జెడ్పి చైర్మన్ లింగాల కమల్ రాజ్, గుండాల (ఆర్.జే.సి) కృష్ణ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రూరల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి బిచ్చాల తిరుమల్ రావు, మాజీ జెడ్పిటిసి వై.వి ప్రసాద్, పార్టీ నాయకుడు తాళ్లూరి జీవన్ కుమార్, జిల్లా మహిళా నాయకురాలు కొల్లు పద్మ, లీగల్ సెల్ నెంబర్ మల్సూర్, మద్దెల విజయ్, ముత్యం కృష్ణారావు సద్దం షేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101